




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 23 జనవరి 2025 పేజీలు : 04


# కార్యసాధకుడు జెవిఎస్

## సంతాపసభలో ప్రముఖుల నివాళి




జేవిఎస్ కు నివాళి అర్పిస్తున్న నాయకులు



**హిందూపురం జనవరి 22 ప్రభాతవార్త**

పట్టుదలకు మారుపేరు, కార్యసాధకుడైన టిడిపి సీనియర్ నేత జె ఇ వెంకటస్వామి హిందూపురం రాజకీయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ప్రముఖులు కొనియాడారు. జేవీఎస్ సంతాప సభ బుధవారం స్థానిక శ్రీ కంచి కామాక్షి కళ్యాణమండపం లో ఏర్పాటు చేశారు. హిందూపురం పట్టణం, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జేవిఎస్ సన్నిహితులు, సాదుచెట్టి కులస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి జేవీఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జెవిఎస్ తనయులు మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సభలో పట్టణ టిడిపి అధ్యక్షులు డిఇ రమేష్ కుమార్ సభ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్, సాధుచెట్టి కుల సంఘం అధ్యక్షులు, జేవీఎస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గౌరవాధ్యక్షులు గా వివిధ రంగాల్లో నిరంతర సేవలందించారని, ఆయన ఆశల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. నమ్ముకున్న వారి కోసం ఎంత వరకయినా వెళ్లి అండగా నిలబడే మహోన్నతులని ప్రశంసించారు. ఈ సందర్భంగా జేవిఎస్ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మోనం పాటించారు. కార్యక్రమంలో జేవిఎస్ మిత్రులు బ్యాంకు శివ కుమార్, నర్సోజి, కురుబ అశోక్ కుమార్, వెంకటశులు, సాధుచెట్టి సంఘం ఉపాధ్యక్షులు జిసి శ్రీధర్, భాస్కర్, గౌరవ అధ్యక్షులు నంజుండప్ప, టిఎన్ రాజు, జి. రాజు, లక్ష్మీ ప్రసాద్, మంజునాథ్, గంగాధర్, సునీల్, ప్రియా గంగాధర్, రిటైర్డ్ ఆర్ఐ శంకరప్ప, మునిరాజ్, మంగేష్, జిసి రమేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని మునిసిపల్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, బాలాజీ మనోహర్, జెపికే రాము, ఎమ్మెల్యే బాలయ్య మాజీ పిఏ కృష్ణమూర్తి, ఏసీ నాగరాజు, మంచాల మారుతి, పుల్లారెడ్డి, రాయల్ గోపాల్, డాక్టర్లు కేశవులు, అశ్వర్థరెడ్డి, మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి, అరుణాచల్ రెడ్డి, చిన్నారెడ్డి, దేమకేతపల్లి అంజనప్ప, చలివెందుల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, రిటైర్డ్ డి.ఎస్.పి. చంద్రశేఖర్ రెడ్డి, డి.వి. రాందాస్, నాగరాజు, కౌన్సిలర్లు రఘు, గిరీష్, మల్లికార్జున, నిమ్మకాయల రాము, చంద్రమోహన్ యాదవ్, అంబికా రఘు, ఉదయ్, రామ్మూర్తి, ఫారూక్, కాంట్రాక్టర్లు రంగనాథ్, వైసీ ప్రభాకర్, దుర్గా నవీన్, ఎం.ఇ.ఓ.గంగప్ప, సిపిఐ వినోద్, ఆర్.ఎస్.యు. శ్రీనివాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జేవీఎస్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

# విద్యుత్తు శాఖలో అవినీతి స్తంభాలాట..!

**- అధికారులు, గుత్తేదారుల ప్రలోభాలకు కళ్లెం ఎప్పుడు..? - పలుకుబడి, పైసలుంటే పదిరోజులు..లేకుంటే పడిగాపులు.!**



అధికార పలుకుబడి ఉందని ఆఘమేఘాల మీద ఏర్పాటు చేసిన నియంత్రిక

**తాడిపత్రి, జనవరి 21, ప్రభాతవార్త**

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించడం, సేవాలోపాలు లేకుండా చూడటం తమ లక్ష్యమంటూ విద్యుత్తు అధికారులు ఊదరగొట్టే ఉపన్యాసలివ్వడమే తప్ప క్షేత్రస్థాయిలో వాస్తవికత వెక్కిరిస్తోంది. పలుకుబడి, పైసలుంటేనే విద్యుత్తు అధికారులు, సిబ్బంది పలుకుతున్నారని లేదంటే నెలల తరబడి తమ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. తాడిపత్రి డీఈఈ కార్యాలయం పరిధిలో చాలా చోట్ల ఇదే పరిస్థితి దాపురించినా అది యాడికి మండలంలో తారాస్థాయికి చేరిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్తు సర్వీసుల మంజూరు, లైను మార్పిడి సేవలు, విద్యుత్తు స్తంభాల మార్పిడి వంటి వాటిల్లో అధికారులు, గుత్తేదారులు ఆడింది ఆటగా పాడింది పాటగా చలామణి అవుతోందనే వాదన సర్వత్రా వినిపిస్తోంది.

– యాడికి మండలంలోని ఓ కుగ్రామానికి చెందిన వ్యక్తి విద్యుత్తు శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఓ అధికారితో ఇక్కడి మరో అధికారికి, గుత్తేదారునికి సిఫార్సు చేయించడంతో సదరు రైతు పేరు సీనియారిటీ జాబితాలో లేకపోయినా విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేసి ఆఘమేఘాల మీద పనులు పూర్తి చేసేశారు. ఎంత చేతులు మారిందోనని ఇతర రైతులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

– యాడికి మండలం రాయలచెరువులోని ఓ పాఠశాల నిర్వహకుడైన రైతు గతంలో ఓ ఏఈకి వ్యవసాయ సర్వీసు కావాలంటూ రూ.70 వేలకు పైగా నగదు ముట్టచెప్పగా తాత్కాలిక ఏర్పాటు చేసి బదిలీపై వెళ్లిపోయాడు. సదరు సర్వీసును క్రమబద్ధీకరించుకొని విద్యుత్తు లైను ఏర్పాటు చేసుకోవాలని ఆ తర్వాత వచ్చిన అధికారి సూచించి అందుకు తగిన రుసుమును మరోసారి కట్టించుకున్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో మొదటి సారి డబ్బు కట్టి రెండేళ్లు, రెండోసారి 10 నెలలు దాటినా ఇంతవరకు నియంత్రిక ఇవ్వలేదు, లైను కూడా లాగలేదు. నేటికీ మొండి స్తంభాలు దర్శనమిస్తున్నాయి. మరిన్ని పైసలు, పలుకుబడి లేకపోవడమే జాప్యానికి కారణమా అని సదరు రైతు నెలల తరబడి వేదనకు గురవుతున్నాడు.

– యాడికి మండలం రాయలచెరువులో ఓ రైతు తన పొలంలో 11 కేవీ విద్యుత్తు లైను తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, పక్కకు మార్చమని విన్నవించుకొని అంచనా ప్రకారం రూ. 3.13 లక్షలు మార్చి 2024న చెల్లించాడు. 10 నెలలు దాటినా స్తంభాలు నాటి,తీగలాగి అలాగే వదిలేశారు. అధికారిని అడిగితే గుత్తేదారుని మీద చెబుతూ కాలయాపన చేస్తున్నాడు. ఇదేమని అడిగే నాథుడే కరవయ్యారు.చివరికి సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేసినా అతీగతీ లేదు. విద్యుత్తు అధికారులను ప్రశ్నిస్తే గుత్తేదారునితో చాలా అవస్థగా ఉంది, రాజకీయ నాయకుల ఒత్తిడితో అతనితో పనిచేయించుకోవాల్సి వస్తోందని, జనం పడుతున్న ఇబ్బందులను నాయకుల దృష్టికే తీసుకొనిపోతామని చెప్పడం విశేషం.

– పుప్పాలలోని పొలాల్లో అప్పుడో ఇప్పుడో విరిగిపడే స్థితిలో ఆధారతీగ(స్టేవైరు)మీద ఆధారపడి ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనని స్థానికులు హడలిపోతున్నారు. ఏళ్లతరబడి ఈ సమస్య వేదిస్తున్నా విద్యుత్తు అధికారులకు చీమకుట్టినట్లైనా లేదని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా 289 మంది రైతులు సీనియారిటీ జాబితాలో ఎదురుచూస్తున్నా తెరవెనుక తమ అడుగులకు మడుగులొత్తే వారికి కావాల్సిన పనులను అధికారులు, గుత్తేదారులు చక్కబెడుతున్నారు. అధికారులు, సిబ్బంది ఏపని చేయాలన్నా ఆ స్థాయిని బట్టి రేటును నిర్ణయిస్తున్నారని, మరోవైపు ఏ అధికార హోదా లేకపోయినా అధికారులపైనా, సిబ్బందిపైనా గులాంగిరీ చేసే ఓ వ్యక్తి పెత్తనం చెలాయిస్తూ తన పైవారి పేరు చెప్పుకుంటూ తనవారికి కావాల్సిన పనులను చక్కపెట్టుకుంటున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గుత్తేదారుని గుత్తాధిపత్యం, సిబ్బంది చేతివాటం, అధికారుల అవినీతి వెరసి వినియోగదారులకు చుక్కలు కనిపిస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడి పరిస్థితులపై విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులైనా దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్దాలని వినియోగదారులు, దరఖాస్తుదారులు కోరుతున్నారు.



రూ. 3.13 లక్షలు వెచ్చించి ఏడాది కావస్తున్నా పూర్తికాని లైను మార్పిడి

# 11 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌లకు భూమి పూజ

**- త్వరలో మరో 10 సబ్ స్టేషన్లు : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**



భూమి పూజ చేస్తున్న బాలయ్య, విద్యుత్ అధికారులు



మీడియాతో మాట్లాడుతున్న బాలకృష్ణ

**హిందూపురం జనవరి 23 ప్రభాతవార్త**

విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలు వినియోగదారుల కోసమేనని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మోతుకుపల్లి, కిరికేర, గోళ్లాపురం లలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. వీటి కోసం రూ. 11 కోట్లు విడుదలయ్యాయి. త్వరలో మరో 10 సబ్ స్టేషన్లు మంజూరు అవుతాయని చెప్పారు. విద్యుత్ శాఖ ఎస్.ఇ.తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సూర్య ఘర్ యోజన, సోలార్ ప్లాంట్లను సబ్సిడీపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నందున ప్రజల వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ ఉక్కు కోసం ఎన్డీఏ ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు కేటాయించడం అమరావతి, పోలవరం నిర్మాణాల కోసం కేంద్రం సహకరించడంపై ధన్యవాదాలు తెలిపారు.

అధికారులు, మీడియా ప్రతినిధుల సహకారం మరువలేనిదని అన్నారు. హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రతిపాదనలు పంపమని త్వరలోనే నిధులు విడుదల అవుతాయని అన్నారు. తదుపరి అనంతపురం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్, మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి, అరుణాచల రెడ్డి, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనంతపురం కు సినిమా ఫంక్షన్ కోసం బయలుదేరి వెళ్లారు.

# రీసర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి రీసర్వేకు సంబంధించిన సమస్యలకి నాణ్యమైన పరిష్కారమార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం,జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నేడు అనగా బుధవారం సాయంత్రం మీ సేవ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫ్రీ హోల్డ్, ఆర్ఓఆర్, హోల్డ్ చేయబడిన మరియు రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22ఎ నుండి ఫ్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీవెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓ, తహసిల్దార్, డివిజనల్ సర్వేయర్లు, జిల్లా రిజిస్టర్, ల్యాండ్ సెక్షన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రీ సర్వే సంబంధించి ఇప్పటివరకు 198 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని, మండలాలలోని పైలెట్ ప్రాజెక్టుగా గ్రామాన్ని ఎంపిక చేసుకొని, 2 విలేజ్ సర్వేయర్లు, ఒక విఆర్ఓ, విఆర్ఏతో కూడిన ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా ఐదు టీములు ఉంటాయని, దీనిలో నాలుగు టీంలు ఫీల్డ్ లో ఉంటాయని, ఒకటి టీం ద్వారా రైతులకు సమాచారం ఇచ్చి, నోటీసులు ఇచ్చి, అవగాహన కల్పించి రైతుల భూములను వారి రికార్డు ప్రకారం వారికి కొలతలు వేసి ఇచ్చే విధంగా పనిచేస్తారన్నారు. ఎక్స్ టెంట్ వేరియేషన్ లేకుండా చూడాలని ఆర్ఎస్డిటిలు (రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ) పూర్తి బాధ్యత వహించాలన్నారు. అలాగే రీసర్వేకు సంబంధించిన నాణ్యమైన పరిష్కారం మార్గం చూపాలని తెలిపారు.మీ సేవకు సంబంధించిన సేవలలో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండగా, అనంతపురం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. ప్రతి శుక్రవారం మూడు గంటలకు చుక్క భూములు, 22ఎ లపై డిస్టిక్ లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేసే విధంగా చూడాలని సూచించారు. చుక్కల భూములకు సంబంధించి డి.హిరేహల్ మండలంలో ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని 15 రోజుల లోపల పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. రీఓపెన్ సర్టిఫికెట్లను పరిశీలిస్తే తాడిపత్రిలో ఎక్కువగా ఉన్నాయని, సాంకేతిక లోపం వల్ల వాటిని పరిష్కరించలేకపోయామని, త్వరలో పరిష్కరిస్తామని తహసీల్దార్ అన్నారు. వీటిని త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలకు ఆదేశించారు.పిజిఆర్ఎస్ లో రికార్డ్స్ ఆఫ్ రైట్స్ సంబంధించి గుత్తిలో 168 పెండింగ్లో ఉన్నాయని తహసీల్దార్ ను అడగగా, వీటిలో ఎక్కువశాతం మిగులు భూమికి సంబంధించి ఎక్కువగా ఉన్నాయని, వాటికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. మిగులు భూమికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ ల సహాయంతో వాటిని పూర్తిచేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలే ఎక్కువగా ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులకు, రెవెన్యూ పనులే అప్పగించి నాణ్యమైన పరిష్కారం ప్రజలకు అందించే విధంగా సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, రీ సర్వే ఎడి రూప్ల నాయక్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో అట్టహాసంగా డాకు మహారాజ్ సక్సెస్‌మీట్

**- విజయోత్సవ సంబరాలకు భారీగా తరలివచ్చిన అభిమానులు - సినీ హీరో బాలకృష్ణ, మంత్రి సబిత, ఇతర ఎమ్మెల్యేలు హాజరు**




డాకు మహారాజ్ సినిమాను వీక్షిస్తున్న టిడిపి నేతలు, సినిమా హీరో హీరోయిన్లు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా క ఏంద్రంలో సవేరా ఆసుపత్రి సమీపంలో బుధవారం రాత్రి అట్టహాసంగా డాకు మహారాజ్ విజయోత్సవ పండగ సంబరాలు జరిగాయి. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

డాకు మహారాజ్‌లో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణతోపాటు డైరెక్టర్ బాబి, సినిమా హీరోయిన్లు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో బాలకృష్ణ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి నాయకులు కూడా ఎక్కువ మంది హాజరు కావడం విశేషం. రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారధి, ఎ మ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూరరెడ్డి, బండారు శ్రావణిశ్రీ, మాజీ మేయర్ స్వరూప, టిడిపి జిల్లా మహిళా నేత విశాలాక్షి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి ప్రత్యేకంగా నందమూరి బాలకృష్ణ పరిచయం చేశారు.

# అనంతపురంలో భారీ చోరీ

**- కోట్లు విలువచేసే బంగారు నగలు చోరీ..?**
**- 25 లక్షలు మాయం**

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరం శివారులో సవేరా ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న రాజహంస విల్లాస్‌లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలియవచ్చింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి ఇంట్లో కోట్ల విలువైన బంగారు నగలు అపహరణ కావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు డాకు మహారాజ్ సినిమా సక్సెస్ మీట్ జరుగుతుండగా మరోవైపు చోరీ సంఘటన చర్చనీయాంశమైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తన కూతురు వివాహం కోసం దాచి ఉంచిన నగలు, నగదు చోరీ అయినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, 25 లక్షల రూపాయల నగదు చోరీ అయినట్లు తెలిసింది. సిసి కెమెరాలో రికార్డైన దుండగుల కదలికలు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కళ్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ బ్రహ్మసముద్రం జడ్పిటిసిల సస్పెన్షన్..?

**అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త**

జిల్లాలోని కళ్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ జయఫణింద్ర, బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతమ్మలను వైసీపీ నుంచి సస్పెన్షన్ చేసినట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం కళ్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ జయపణింద్ర, బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతమ్మలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం, టిడిపి ఎమ్మెల్యేలను సన్మానించడం, వైసీపీ నేతలపై విమర్శలు చేస్తుండటంతో నియోజకవర్గ సమన్వయ కర్త, జిల్లా, రాష్ట్ర నాయకత్వాలకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో వారిరువురిని పార్టీ అధిష్టానం సస్పెన్షన్ చేసినట్లు సమాచారం. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది.






# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సోషల్ వెల్ఫేర్ డీడీ బదిలీ...!

- **రామాయపట్నం పోర్ట్ ఈడీగా బదిలీ చేస్తూ జీవోను విడుదల చేసిన ప్రభుత్వం**
- **డీడీగా జిల్లాకు వచ్చిన మూడు నెలలకే అనేక ఆరోపణలు**
- **స్థానికంగా నివాసం లేకుండా తూతూమంత్రంగా హస్టల్స్ పర్యవేక్షణ**
- **కొన్ని రోజులు లాడ్జీలో బసచేసినందుకు వార్డెన్లతో రూ.వెయ్యి చొప్పున వసూళ్లు**
- **నిబంధనలకు విరుద్ధంగా వార్డెన్లకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగింత**
- **తన క్రింద స్థాయి అధికారులు, ఉద్యోగుల పట్ల దురుసు ప్రవర్తన**
- **డీడీ బదిలీతో హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు ఉద్యోగులు, వార్డెన్లు**

**అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త**

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురం జిల్లా అధికారి (డిప్యూటీ డైరెక్టర్) ప్రతాప్ సూర్య నారాయణరెడ్డిను డిప్యూటేషన్ మీద నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు డెవలప్‌మెంట్ ఈడీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం జీవోను విడుదల చేసింది.

అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి (డీడీ)గా ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి గత ఎడాది నవంబర్ నెలలో జిల్లాకు వచ్చారు. కానీ ఆయన స్థానికంగా నివాసం ఉండకుండా కర్నూల్‌లోనే నివాసం ఉంటూ రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఆయన జిల్లాకు వచ్చినప్పుడు ఇంటిని అద్దెకు తీసుకోకుండా కొన్ని రోజులు ఓ లాడ్జీలో బస చేయడం జరిగింది. దీంతో ఆ లాడ్జి,భోజన ఖర్చులు పేరుతో ఓ ఎస్‌డబ్ల్యూవో ద్వారా జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లతో ఒక్కొక్కరితో రూ.వెయ్యి చొప్పున అక్రమంగా వసూళ్లు చేయడం జరిగిందని సమాచారం. అంతే కాకుండా రెండో సారి కూడా లాడ్జి, భోజన ఖర్చులు పేరుతో వార్డెన్లతో వసూళ్లు చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. అంతే కాకుండా ఆయన జిల్లాకు వచ్చిన మూడు నెలలకు గాను ఒక్కో నెలకు జిల్లాలోని అన్ని హాస్టల్స్‌లో ఉన్న అందరి విద్యార్థులలో ఒక్కొక్క విద్యార్థికి రూ.50 చొప్పున అక్రమంగా వసూళ్లు చేయడానికి ఆ కీలక ఏఎస్‌డబ్ల్యూవో ద్వారా ఆయా డివిజన్లలోని కీలక వార్డెన్లకు సమాచారం చేరవేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతే కాకుండా ఈనెల 9వ తేదీ ఏఎస్‌డబ్ల్యూవోల సమావేశంలో ఏఎస్‌డబ్ల్యూవోలు ఏం పీకుతున్నారని దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. అంతే కాకుండా ఈనెల 20న జిల్లాకు వచ్చిన వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాట్లలో ఆ కీలక ఏఎస్‌డబ్ల్యూవోకు మినహా మిగిలిన అందరికీ ఆ జిల్లా అధికారి అధికారికంగా డ్యూటీలు వేయడం జరిగింది. అలాగే ఆ కమిషన్ వచ్చినప్పుడు గెస్ట్ హౌస్ వద్ద టిఫెన్లు తక్కువ రావడంతో ఆ జిల్లా అధికారి ఇంత మంది గాడిదలు కాస్తున్నారా? అని దురుసుగా ప్రవర్తించినట్లు ఆ రోజు అక్కడ డ్యూటీలో ఉన్న



బదిలీ అయిన డీడీ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

మిగతా 4లో..

## బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్‌కు అభినందనల వెల్లువ



జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ కు గజమాల వేసి సత్కరిస్తున్న బిజెపి నాయకులు

**తాడిమర్రి జనవరి 22 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా వరుసగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గోరంట్ల మోహన్ శేఖర్ ( జిఎం శేఖర్) కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం బిజెపి మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ తో పాటు మండల బిజెపి నాయకులు పిన్నదరి రమణ మర్రిమేకలపల్లి నాగభూషణ నాయన పల్లి శ్క్షావలి శివంపల్లి గంగాధర్ బ్యాళ్ల పార్థసారథి పిన్నదరి నాగరాజు మోదుగులకుంట సదాశివ నారాయణస్వామి తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గోరంట్ల మోహన్ శేఖర్ కు గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన గౌరవ మర్యాదలు దక్కుతాయని జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గోరంట్ల మోహన్ శేఖర్ కు రెండవసారి జిల్లా అధ్యక్ష పదవి రావడం హర్షనీయమని అన్నారు. ఆయన నేతృత్వంలో నాయకులు కార్యకర్తల సహకారంతో మండలంలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయ మేలక్ష్యంగా ముందుకు దూసుకెళ్తామని అన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఉదయ్, మింటు తదితరులు

**హిందూపురం టౌన్ జనవరి 22,ప్రభాతవార్త**

చలి కాలం కావున రాత్రి వేళల్లో చలికి వణుకుతున్న పట్టణం, పరిసర ప్రాంతాల లోని నిరాశ్రయులకు లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్, మనోజ్ జూలియట్ మింటూ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా వివిధ ప్రాంతాల్లోనీ వృద్ధులు, మహిళలు, చిన్నారులకు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు పట్టణానికి చెందిన పలువురు దాతల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు ఉదయ్, మింటు తెలిపారు ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, శ్యామ్ బాబు, చందన్ చింటూ, బన్నీ, శివ,రాకేష్, జోషి, తదితరులు పాల్గొన్నారు

## అయోధ్య రాముని ఏడాది వేడుకలు



తీర్థప్రసాదాలు అందచేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

**గోరంట్ల, జనవరి 22 ప్రభాతవార్త**

అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగి అయోధ్య బాలరాముని విగ్రహం ప్రతిష్ఠించి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాలరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి వడపప్పు, బెల్లంపానకంతో పాటు తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మేదర సాయిచరణ్, మేదర అమర్నాథ్, భానుప్రకాష్‌రెడ్డి, మేదర అనిల్, కెఎంకిరణ్‌సాయి, రాజశేఖర్, మేదర చిరంజీవి, మేదర రామ్‌చరణ్‌దాస్, మేదర శ్రీనివాసులు, మేదర మంజు, దిలీప్, మేదర మధుబాబు, ఈడిగ రమేష్, అరుణ్‌నాయక్, సెల్‌పాయింట్ షఫీ, మేదర కుమార్, మేదర శ్రీనివాసులు, మేదర ప్రణీత్, జిఎం సాయి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి తనిఖీ



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అధికారి

**గోరంట్ల, జనవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి ఓబులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు చేసే టెక్నీషియన్ రికార్డులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, సహాయ మలేరియా అధికారి లక్ష్మినాయక్, సబ్ యూనిట్ అధికారి శివన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం సమీపంలో సిమెంట్ రోడ్డు



మారెమ్మ గుడివద్ద సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హుల్లేకెర గ్రామంలో వెలసిన మారెమ్మ, రంగనాథస్వామి దేవాలయం సమీపంలో, దేవాలయం వద్ద సిమెంట్ రోడ్డు వేశారు. అధ్వానంగా ఉన్న సదరు దేవాలయ ప్రాంగణాల్లో సిమెంట్ రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్‌లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరం

**గాండ్లపెంట, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని గోడి వేయగల మరియు వేపురాల గ్రామాలలో పశువైద్య శిబిరాలను చెన్నకేశవ నాయకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నట్టల నివారణ టీకాలు పశువులకు గొర్రెలకు మేకలకు వేశారు ఈ కార్యక్రమంలో గొడ్డివెలగల సర్పంచ్ ఆంజనేయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం నూతన డీఎస్పీ



జిల్లా ఎస్‌పికి పూలమొక్క అందిస్తున్న ధర్మవరం నూతన డిఎస్‌పి హేమంత్‌కుమార్

**పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 22, ప్రభాతవార్త**

ధర్మవరం డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్‌పి చాంబర్ నందు జిల్లా ఎస్పీ వి.రత్నను మర్యాదపూర్వకంగా కలుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పికి పూల మొక్కను అందజేశారు. గతంలో తాడిపత్రి ట్రైనీ డీఎస్పీగా ఆయన పనిచేశారు. ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని డిఎస్‌పికి ఎస్‌పి సూచించారు.

## మానవతామూర్తి మృతికి పార్టీలకతీతంగా నివాళులు



నివాళులర్పిస్తున్న జెడ్పిటిసి డిసి అశోక్....

**సోమందేపల్లి జనవరి 22 ప్రభాతవార్త**

మానవత్వం మూర్తిభవించిన మహోన్నత వ్యక్తి, సాధారణ చేనేత కార్మికుని స్థాయి నుండి, తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా తన పరిధిలో ఎనలేని సేవను అందించిన నిమ్మకాయల రామంజి అనారోగ్యంతో మృతి చెందడం మండల వాసులను కలవరపాటికి గురి చేసింది. ఆయన మరణ వార్త తెలుసుకున్న మండల ప్రజానీకం, ముఖ్యంగా టిడిపి, వైసిపి,కాంగ్రెస్, పార్టీలకు చెందిన పలువురు నాయకులుతో పాటు ఆయన అభిమాన సోదరులు వందల సంఖ్యలో పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి జెడ్పిటిసి డిసి అశోక్ పార్థివదేశాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. గత 20 ఏళ్లుగా ఆయనతో తనకున్న సంబంధాలను నెమరు వేసుకున్నారు. మంచి మనిషి మృతి చెందడం చాలా బాధాకరమని, స్థానిక వార్తా విలేకరి, మనం టౌన్ విలేకరి బోయ శ్రీనివాసులతో పేర్కొన్నారు. ఏది ఏమైనా ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పార్టీలకతీతంగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శిస్తున్న జన సందోహాన్ని గమనిస్తే మనిషి పుట్టుకంటే ఇదే, మనిషి బ్రతుకు ఇంతకన్నా ఇంకేమి సాధించదు అన్న నానుడి ప్రతి ఒక్కరికి గుర్తుకొస్తుంది.

## నట్టల నివారణ పై అవగాహన కార్యక్రమం



నట్టల నివారణ మందులు వేస్తున్న దృశ్యం

**అమరాపురం జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హలుకూరు, హేమావతి గ్రామాలలో ఇన్చార్జ్ వెటర్నరీ డాక్టర్ జయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో6402ఆవుదూడలకు, గొర్రెలకు,మేక పిల్లలకు కడుపులోని నట్టల నివారణ కోసం మందులను గొర్రెలు,మేకలకాపరులకు మరియు రైతులకు బుధవారం వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ పెంపుడు జంతువులైన ఆవులు గేదెలు గొర్రెలు మేకలు తదితర మూగజీవాలకు వచ్చే రోగాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నట్టల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది టి.దయానంద్, పీ.వీ.శ్రీధర్ ,కేవస్ రమేష్, సి మంజునాథ్, సిద్దేశ్వర,టి.సి. సౌందర్య, రంగస్వామి, కరిష్మా,సి. రమ్య, గోపాలమిత్ర లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలలో పాల్గొన్న పలువురు నేతలు

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 22 ప్రభాతవార్త**



మారెమ్మ కొల్లాపురమ్మ జాతరలో విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ,ఎంపీ ,జిల్లా అధ్యక్షులు

కళ్యాణదుర్గం మండలం ఓబులాపురం, శీబాయి గ్రామాల్లో జరిగిన మారెమ్మ, కొల్లాపూరమ్మ జాతరకు గ్రామస్తులు, టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు జాతరకు హాజరైన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ యువ నాయకులు దేవినేని అవినాష్ చౌదరి, అమిలినేని యశ్వంత్ జాతరకు విచ్చేసిన నాయకులకు గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారి ఆథిత్యాన్ని స్వీకరించారు..గ్రామాల్లో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ముందుకు సాగారు.

## జాతరకు హాజరైన వైసిపి నాయకులు



కొల్లాపూరమ్మ గ్రామ జాతరకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సిబావి గ్రామానికి చెందిన సర్వోత్తమ్, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కొల్లాపురమ్మ జాతరకు హాజరై పార్టీ కుటుంబ సభ్యులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కర్ణాటక ఎంపి, స్థానిక ఎమ్మెల్యేల రాక

**డి.హీరేహాళ్, జనవరి 22 ప్రభాతవార్త:**

నేడు(గురువారం) ఉదయం 9.30గంటలకు డి.హీరేహాళ్ మండల కేంద్రానికి కర్ణాటక బళ్లారి ఎంపి తుకారాం మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్‌లు మండల కేంద్రానికి రానున్నట్లు ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీరందరు ఎన్‌హెచ్ 150ఏ అండర్ విస్తరణ పెంపు విషయం పై పరిశీలించడానికి వస్తున్నారన్నారు.

## మెరుగైన శిక్షణతోనే ప్రమాదాలు తగ్గుతాయి



పాఠశాల బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సోమశేఖర్

**బత్తలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**

మెరుగైన డ్రైవింగ్ శిక్షణ పొందినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని బత్తలపల్లి ఎస్ ఐ సోమశేఖర్ అన్నారు. బుధవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ఖిరోడ్డు ప్రమాదాలు వాటి నివారణకుఖి అనే అంశంపై వివిధ పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లుకు, పాఠశాల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి పౌరుల ప్రాణాలు మీ చేతిల్లో ఉంటాయని, మీరు బస్సులను ఎంతో జాగ్రత్తతో నడిపి వారిని సురక్షితంగా గమనిస్తానానికి చేర్చాలన్నారు. అతి వేగం ప్రమాదకరమన్నారు. ఇందుకు పాఠశాల కరస్పాండెంట్లు, ప్రదానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మంచి డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సరిగా రాకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఆయా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగలో వ్యాధులు దరి చేరకుండా చూసుకోండి

### డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త రామసుబ్బయ్య



వేరుశనగ పంటలు పరిశీలిస్తున్న శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు

**బత్తలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**

రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలో మచ్చ తెగులు నల్లమచ్చ తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయని, పేరు పంటను కాపాడుకునేందుకు మందులు పిచికారి చేసుకోవాలని సత్య సాయి జిల్లా డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త రామ సుబ్బయ్య సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త రామసుబ్బయ్య ధర్మవరం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు క్రిష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి ఓబిరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బందితో కలసి బుధవారం బత్తలపల్లి మండలము లోని పొట్లమర్రి గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు కురవడము,ఇప్పుడు చలి ఎకువగా ఉండడం, గాలిలో తేమ శాతము ఎకువగా ఉండడము వలన సెప్టెంబర్ చివరి నుండి అక్టోబర్ చివరి వరకు వేసిన వేరుశనగలో నల్ల మచ్చ తెగులు ఉధృతి ఎక్కువగా గమనించామన్నారు. దీని నివారణకు రైతులు సాఫ్ 2.0 గ్రాములు లీటరు నీటికి లేదా హెక్సాకోనజూల్ 2.0 మిల్లి లీటర్ లీటరు నీటికి లేదా కార్బండజిమ్ 1.0 గ్రాము లీటరు నీటికి లేదా మాంకో జేబ్ 2.0 గ్రాములు లీటరు నీటికి ఎదో ఒక మందును 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పాటించండి

### రామగిరి సి.ఐ. వి.శ్రీధర్



రోడ్డు, భద్రత, నియమాలపై, అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు రహదారి భద్రత పాటిస్తే రోడ్డు ప్రమాదాలు వ్యవహరించవచ్చని రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్, వి.శ్రీధర్ అన్నారు, బుధవారం మండల కేంద్రమైన, చెన్నె కొత్తపల్లి, యందు, ఆటో డ్రైవర్లకు, రోడ్డు భద్రత, నియమాలపై, అవగాహన కార్యక్రమం నిర్వహించారు,

ఈ సందర్భంగా, సీఐ శ్రీధర్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు, ట్రాఫిక్, సిగ్నల్, గమనిస్తూ వాహనాలు నడపవలెనని, అలాగే వాహనదారులు, వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు, అలాగే,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అన్నారు, రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే అలాంటివారికి జరిమానా తప్పదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, చెన్నేకొత్తపల్లి ఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహన



గర్భవతులకు టీకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**సత్య సాయి జిల్లా వైద్యము జనవరి 22 ప్రభాతవార్త**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిదిలోని పెదపల్లి, నిడిమామిడి నందు వైద్యాధికారినీ డాక్టర్ మునిచంద్రిక గర్భవతులకు,చిన్న పిల్లలకు ఇచ్చు వ్యాధి నిరోదక టీకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలనని, పౌష్టికాహారము తీసుకొనవలయునని, సకాలములో వ్యాది నిరోదక టీకాలు వేయించుకొని, ఆసుపత్రి లోనే కాన్పు చేయించు కొనవలెనని, బిడ్డకు పుట్టిన గంట లోపే తల్లి పాలు పట్టించ వలెనని, వ్యాది నిరోదక టీకాలు సకాలంలో వేయించి పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యముగా ఎదగవలయునని మరియు కుష్టు వ్యాధి లక్షణాలు తెల్లని రాగి రంగులో గల స్పర్శ లేని మచ్చలు, కాళ్ల చేతులు తిమ్మిర్లు పట్టడం ఉంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించ వలెనని , కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందని తెలియపరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, పీహెచ్ఎన్ లలితకుమారి, సూపర్ వైజర్లు వెంకట రమణ, చంద్రకళ,సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ట్రా మారథాన్‌రన్‌ను విజయవంతం చేయండి

**బత్తలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఫాదర్ ఘాట్ వద్ద ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆల్ట్రా మారథాన్ రన్ ముగింపు సభను విజయవంతం చేయాలని ఆర్డిటి ఆర్ది ప్రమీల కుమారి, ఏటీఎల్ రుక్మాంగదలు కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బుధవారం అల్ట్రా మారథాన్ రన్ వెంకటాద్రిపల్లి నుండి ప్రారంభమై 23న ఉదయం 11 గంటలకు బత్తలపల్లి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని ముస్టూరు, రాఘవంపల్లి మీదుగా బత్తలపల్లి కి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## 12 వ పిఆర్‌సి చైర్మన్ ను నియమించండి

### - కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), జనవరి 22, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 12వ పిఆర్‌సి చైర్మన్ ని తక్షణం నియమించాలని కోరుతూ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, సుధాకర్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో, పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్,పిఎఫ్, ఏపీజిఎల్ఐ ,మెడికల్ రీయంబర్స్మెంట్ ,పిఆర్సి, సిపిఎస్ తదితర ఆర్థిక బకాయిలన్నీ చెల్లించుటకు రోడ్ మ్యాప్ ను ప్రకటించాలని కోరారు. 2003 ఉద్యోగ నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57 ప్రకారం తక్షణం పాత పెన్షన్ ను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు లక్ష్మి నారాయణ, కందుకూరి శివ, నారాయణ స్వామి, నరేష్ కుమార్, బాబు, రవీంద్రనాథ్, రామాంజినేయులు, క్రిష్టప్ప సురేష్, జనార్దన్, సూరి, కిష్టా, బాబాయ్య, చెన్నానాయక్, పాల్గొన్నారు.

## కందిలో పంట కోత ప్రయోగాలు



కంది పంటలో పంట కోత ప్రయోగాలను నిర్వహిస్తున్న అధికారులు

**బత్తలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**

కంది పంటలో అధికారులు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. బుధవారం మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో సర్వేనంబర్ 47తీ రైతు సావిత్రమ్మ పొలంలో, అప్పరాచెరువు గ్రామములో 662.దీ. సర్వే నంబర్లో రైతు పార్వతమ్మ కంది పంట పొలాలలో 10 10 కొలతలతో పంటకోత ప్రయోగమును విఏఏ నికిత కుమారి, ఎంపీఈవోలు సోమశేఖర్, ఆదిలక్ష్మిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మ, భీమా కోఆర్డినేటర్ వెంకటేశులు, వీఆర్ఏ నారాయణ స్వామి, రైతులు పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో చెరగని ముద్ర పరిటాల



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

**బత్తలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**

పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన.... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత పరిటాల రవీంద్ర అని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లి టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పరిటాల రవీంద్ర వర్ధంతి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పరిటాల అభిమానులు పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమానికి భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు సురేంద్ర నాయుడు, నెట్టెం రమణ చిత్రా నాగభూషణ, మోహన, చిదంబర్ రెడ్డి, మనోజ్, బోయ శ్రీనివాసులు, చంద్రశేఖర్, కిష్టయ్య, విశ్వనాథ్, చౌదరి,అక్కులప్ప, నాగేశషణ, కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ కోసం కూలీల ఇంటింటి సర్వే

### 2023-24లో ఉపాధిహామీ కోసం రూ.5 కోట్లు ఖర్చు

**అగళి, జనవరి 22 ప్రభాతవార్త**

ప్రభుత్వం వలసలను ఆపి కూలీలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. అందులో భాగంగా మండలంలో ఉన్న కూలీలకు మట్టిపనులతోపాటు హార్టికల్చర్ పనులు, మల్బరీ షెడ్ల నిర్మాణాలు, రైతుల పొలాల్లోకి వెళ్లడానికి రోడ్ల నిర్మాణాలు, రైతుల పొలాల్లో నీరు నిల్పుకోవడానికి, భూ గర్భ జలాల వృద్దికి ఫారం పాండ్ల నిర్మాణాలు, భూమి కోతకు గురి కాకుండా గట్ల ఏర్పాటు, రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం, రైతులు పూలమొక్కల పెంపకం, మామిడి, చింత, సపోట, దానిమ్మ లాంటి చెట్ల పెంపకాలకు ఈ ఉపాధిహామీ పథకం నిధులను కేటాయించారు. 2023-24 సంవత్సరంలో అగళి మండలంలో రూ.5 కోట్లను ఖర్చు చేసినట్లు ఏపిఓ శివన్న తెలిపారు. ఆ ఖర్చు చేసిన నిధులు కూలీలకు చేరాయా లేదా, పనులు జరిగాయా లేదా అనే, అందుకోసమే సామాజిక తనిఖీ నిర్వహిస్తారు. సామాజిక తనిఖీ బృందం ఇప్పటికే పల్లెల్లోకి వెళ్లి కూలీ కార్డులను పరిశీలిస్తున్నారు. పనులు చేశారా లేదా, మీకు డబ్బులు అందాయా లేదా ప్రశ్నించడంతోపాటు పనులు జరిగాయా లేదా అని ఉపాధిహామీ బృందం సభ్యులు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ మొత్తం సమాచార సేకరణ అనంతరం ఓపెన్ ఫోరంను నిర్వహిస్తామని ఏపిఓ శివన్న తెలిపారు.

## తుముల్ నూతన అధ్యక్షునిగా ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ ఎన్నిక



తుముల్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పావగడ ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్‌ను అభినందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పావగడ, జనవరి 22 ప్రభాతవార్త**

తుమకూరు జిల్లా సహకార పాలు ఉత్పత్తిదారుల సంఘం ఒక్కూట జిల్లా నూతన అధ్యక్షునిగా పావగడ నియోజకవర్గం ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గౌరవ్ కుమార్ శెట్టి తెలిపారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హెచ్‌వి.వెంకటేష్, ఎన్డీయే అభ్యర్థిగా సిరా తాలూకాకు చెందిన ఆర్ఎస్ గౌడ నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్‌కు తొమ్మిది ఓట్లు, ఆర్ఎస్ గౌడ్‌కు ఐదు ఓట్లు రావడంతో ఎమ్మెల్యే హెచ్ వెంకటేషు విజయం సాధించినట్లు తెలిపారు. దీనితో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

03ATP22_03ATP22.qxd 23-01-2025 AM 12:00 Page 1



## విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడిన ఘనత వైఎస్ జగన్‌దే
### - వైసీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా



బాకే హబీబుల్లా

అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా కాపడిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని వైఎస ఆర్‌సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2021లో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరంచేయడానికి కేంద్రం సిద్ధమైందన్నారు. అయితే నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాడు అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర నిర్ణయాన్ని నిలుపుదల చేయించాం న్నారు. 14 సంవత్సరాలు సీఎంగా పని చేశానని చెప్పుకొనే చంద్రబాబు నాయుడు నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడేందుకు ఏ ఒక్క శాశ్వత చర్య చేపట్టలేదన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వంలో టిడిపి కీలకంగా ఉన్నప్పటికీ విశాఖ ఉక్కు కర్మాగారానికి శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చంద్రబాబు నాయుడు చర్యలు తసీఉకోకపోగా ప్రత్యేక ప్యాకేజీతో సరిపెట్టడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇప్పటికైనా టిడిపి విశాఖ ఉక్కు కర్మాగారంపై చిత్తశుద్ధి తో పని చేయాలని ఆయన సూచించారు.

## అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి
### - నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్‌వసీం



వీధిలైట్లను పరిశీలిస్తున్న నగరమేయర్ మహమ్మద్‌వసీం



పుష్‌కార్డ్సలను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 22 ప్రభాతవార్త

నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎక్కడా చీకట్లు కనిపించకూడదని నగర మేయర్ మహమ్మద్‌వసీం అధికారులను ఆదేశించారు. నూతనంగా కొనుగోలు చేసిన వీధిదీపాలు, ఫుష్‌కార్ట్స లను మేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కమీషనర్ మల్లికార్జునరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్‌వసీం మాట్లాడుతూ 30 లక్షల వ్యయంతో 682 వీధిలైట్లు, 10 లక్షలు వెచ్చించి 47 ఫుష్‌కార్ట్స లను కొనుగోలు చేయడం జరిగిందిన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజాప్రతినిధులు, ప్రజల కోరిన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించామన్నారు. అదేవిధంగా నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు నూతనంగా 47 ఫుష్‌కార్ట్స లను అందుబాటులోకి తీసుకొచ్చామని వీటి ఏర్పాటు వల్ల ఇంటింటి చెత్త సేకరణ సులభతరమవుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలకవర్గం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, అబూ సాలేహా, బాలాంజనేయులు, బాబు, ఇఇ షాకీర్‌హుస్సేన్, డిఇ దాక్షాయణి, ఏఇ సాయినాథ్‌బాబు, వైసిపి నాయకులు దాదూ, రవీంద్రరెడ్డి, రవి, కాకర్ల శీనా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

రాజేంద్ర నగర పాలక ఉన్నత పాఠశాలలో ఎస్టియూ స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు, మెటీ రియల్ దాత ఎజి.ప్రమీలమ్మ దాదాపు 120 మంది విద్యా ర్థులకు ఉచితంగా పంపిణీ చేశా రు. ఈసందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. అనుభ వజ్ఞులైన ఉపాధ్యా యుల చేత తయారు చేయబడిన ఎస్‌టియు స్టడీ మెటీ రియల్ అందరూ బాగా చదవాలని, మంచి మార్కులు సాధించడానికి ఈ మెటీరియల్ దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రా మాంజినేయులు, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ బి.ఫణిభూషణ్ మాట్లాడుతూ.. బాగా చదివి విద్యార్థులకు ఇంకా మంచి మార్కులు సాధించ డానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హెచ్.రామాంజులు, శ్రీదేవి, జవియ భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణ, గాంగేనాయక్, శైలేంద్ర, సాగర్, రవీంద్ర, మంజుల, కరుణ దేవ కుమారి, ఉమా కమలమ్మ, నాగలక్ష్మి, సంపత కుమార్‌రెడ్డి విరుపాక్షి గౌడ్, యుగం ధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఎంవిఐ వరప్రసాద్



మాట్లాడుతున్న ఎంవిఐ వరప్రసాద్

తనకల్లు, జనవరి 22 ప్రభాతవార్త:

మండల కేంద్రంలలో బుధవారం కదిరి ఎంవిఐ వరప్రసాద్, తనకల్లు ఎస్సై గోపి మరియు సిబ్బందితో తనకల్లు మండల హెడ్‌క్వార్టర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో, లారీ డ్రైవరన్లకు రోడ్డు భద్రతా సూత్రాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, వాహనాలకు రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలు నడప రాదని, నడిపిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని, ఆటోలో స్పీడ్ వెళ్లరాదని, అధిక ఓవర్లోడ్ వేయ్యరాదని, వేసినచో చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలఉ నడపరాదన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాలను అతిక్రమించరాదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## గరిష్ఠ పరిమితి 5 సంవత్సరాలు



వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర నాయకులు గంగాధర్‌రెడ్డి

నంబులపూలకుంట, జనవరి 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలలో గరిష్ఠంగా ఐదేళ్ల సర్వీసు ఉండేలా మార్గదర్శకాలు రూపొందించాలని వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర నాయకులు గంగాధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు 5 సంవత్సరాలు తప్పనిసరి బదిలీలు ఉన్నట్లుగానే ఉపాధ్యాయులకు కూడా 5 సంవత్సరాలు ఉండేలా చర్యలు తీసుకుని,రాబోయే జీవోలో మార్పులు చేసి ఎక్కువ మందికి, మరింత ఎక్కువ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

## గుడ్డాలపల్లిలో పశు వైద్య శిబిరం



పశువైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

గార్లదిన్నె జనవరి 22 ప్రభాతవార్త : గార్లదిన్నె మండలకేంద్రంలోని గుడ్డాలపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ హాజరయ్యారు..డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో 35పశువులకు గర్భకోశ వ్యాధులు,15 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు..అనంతరం 158పెద్ద పశువులకు, 230గొర్రెలు, మేకలు, 39దూడలకు నులిపురుగుల నివారణ మందులు తాపారు.. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ సుభాన్, సహాయకులు నాగరాజు, తిరుపాల్, రామాంజినేయులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## దండువారిపల్లి లో పశు వైద్యశిబిరం



పశువైద్య శిబిరాన్ని ప్రారంబిస్తున్న రామక్రిష్ణ

బుక్కరాయసముద్రం జనవరి 22 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి గ్రామంలో బుదవారం పశువైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ ఏ.వి రత్నకుమార్ సహాయ సంచాలకులు పశు వైద్యాధికారి తెలిపారు. ఈ పశు వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచు భర్త బండి రామక్రిష్ణ ప్రారంబించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖఅధికారి డాక్టర్ జిపి వెంకటస్వామి తనిఖీ చేసి రైతులతో శిబిరం గురించి చర్చించగా శిబిరం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుచున్న పశువైద్యశిరాలను రైతులందరు ఉపయోగించుకోవాలన్నారు. ఇదే గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న పశువుల షెడ్‌ను తనిఖీ చేయడం అయినది. ఈ వైద్యశిబిరంలో 45 పశువులకు వైద్యంఅందించారు, అనంతరం 23 లేగదూడలతోపాటు 77 పశువులకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు బండి ఆదినారాయణ, గోపాలన మిత్రాలు రైతులు తదితిరులు పాల్గొన్నారు.

## కోనకొండ్ల రాజేష్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి
### రూరల్ మండల కురుబ సంఘం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య,నాయకులు



కోనకొండ్ల రాజేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కురుబ సంఘం నాయకులు.

అనంతపురం రూరల్, జనవరి22ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన బిజెపి అధ్యక్షులుగా ఎంపికైన కోనకొండ్ల రాజేష్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని రూరల్ మండల కురుబ సంఘం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య,నాయకులు రామాంజినేయులు,

సురేంద్ర,వెంకటరమణ,నారాయణస్వామి పేర్కొన్నారు. అనంత జిల్లా నూతన బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన కోనకొండ్ల రాజేష్‌ని బుధవారం ఆయన కార్యాలయంలో రూరల్ మండల కురుబ సంఘం అధ్యక్షులు బండి ఈశ్వరయ్య,నాయకులు రామాంజినేయులు,సురేంద్ర,వెంకటరమణ, నారాయణస్వామి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోనకొండ్ల రాజేష్ జిల్లాలోని కురుబలకు అందరికి అందుబాటులో ఉంటు వారి సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకపోయి కురుబల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కోనకొండ్ల రాజేష్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

## సూక్ష్మ పోషక ఆహారంపై అంగన్‌వాడి టీచర్లుకు రెండోవ రోజు సాగిన శిక్షణ తరగతులు



అంగన్‌వాడి టీచర్లులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి22ప్రభాతవార్త:

గర్బిణీలు,బాలింతలు,ఎదిగే పిల్లలు సూక్ష్మ పోషక ఆహరం తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఈబి దేవి,పిడి వనజఅక్కమ్మ తెలి పారు. అంగన్‌వాడి టీచర్లు లకు సూక్ష్మ పోషక ఆహారంపై ఇన్స్టిట్యూట్ గ్లోబల్ న్యూ ఢీల్లీ వారి ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా డిబద్యూఎంఏలో 60 మందికి రెండోవ రోజు శిక్షణా కార్యక్రమం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ దర్గయ్య అధ్యక్షతన కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఈబి దేవి,పిడి వనజఅక్కమ్మ,డాక్టర్ హరిఓం సోలాంకిమౌలానా ఆజాద్ హజరైయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్బిణీలు,బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పోషక ఆహరం బాగాతీసుకోవాలన్నారు. అలాగే వారు ఐయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని వారికి పిల్లలు తెలివైన వారు పుటతారన్నారు. అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే ఐయోడిన్ సూక్ష్మ పోషక ఆహరం తీసకోవాలన్నారు. పుడ్ పిరమిడ్‌ను పాటీస్తే ఎన్నో ఆనారోగ్య సమస్యలు నివారించుకోవచ్చారు. అంగన్‌వాడి టీచర్లు శిక్షణలో నేర్చుకున్నవిషయలనుక్షేత్రస్థాయిలోకితీసుకపోతేప్రజలుఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం రెండురోజు శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్‌వాడి టీచర్లుకుపిడి సలీమ్ బాష సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో సదర్శన్‌రెడ్డి, మహమ్మద్,పోతలయ్య,రోహేన,రమణమ్మ, ఐదు మండలలా అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, జనవరి 22 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఉపాధ్యాయులు క్విజ్ పోటీలను నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ క్విజ్ పోటీల్లో రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా యాడికి కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ బహుమతి, యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించినట్లు మండల విద్యాధికారి కాశెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 24వ తేది పరిటాల రవి 20వ వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం
### - వర్ధంతి ఏర్పాట్లలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ బిజీ బిజీ - ముఖ్య నాయకులతో కలిసి పకడ్బందీగా ఏర్పాట్లు - భద్రతా పరంగా చర్యలు చేపట్టిన పోలీసులు







ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంఎల్ఏ పరిటాల సునీత తదితరులు

రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదిన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతిఏటా జనవరి 24వ తేది వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు.

వేలాదిగా పరిటాల అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టిడిపి ముఖ్య నాయకులు, ఇతర ప్రముఖులు ఈ వర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈ సారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. నియోజకవర్గంలోని కీలక నాయకులంతా ఇవాళ వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్‌తో చర్చించారు. ఐదు రోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.

## సింగాడి శోభామణికి తెలుగు కీర్తి జాతీయ పురస్కారం



అవార్డును అందుకుంటున్న సింగాడి శోభామణి

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియలో ప్రతిభను కనిపించిన వారికి శ్రీశ్రీ కళా వేదిక, వరల్డ్ పోయేట్రీ అకాడమీ వాల్డ్ రైటర్స్ ఫోరం, టిఎస్ఏ వరల్డ్ బుక్ ఆఫ్‌రికార్డ్స వారు సంయుక్తంగా జాతీయ పురస్కారాలు అందించారు. సోమవారం విజయవాడ నగరంలో కౌతాపూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగిన జాతీయ స్థాయి కార్యాలయంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రతిభను కనబర్చిన యువకవులు, కవులకు, రచయితలకు, రచయిత్రులకు ఈ అవార్డులను అందజేశారు. ఈ విశిష్టమైన అవార్డును అనంతపురం జిల్లాకు చెందిన సింగాడి వోభామణి పాఠశాల సహాయకుకు సాహితీ ప్రతిభను గుర్తించి ఆమెకు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయ భీమన్న సతీమణి బోయి హైమవతి, శ్రీశ్రీ కళావేదిక సిఈఓ కత్తి హైండ్ ప్రతాప్, సిఏపిఎస్‌ఎఫ్ కమాండెడ్ డా.కొండానర్సింగ్‌రావు, శ్రీనాథుని 13వ తరం వంశీయులు డా.కావూరి శ్రీనివాస్ శర్మ, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం మొదలగు వారి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయండి
### పంచాయితీ కార్యదర్శులకు తెలియజేసిన ఎంపిడిఓ,ఈఓఆర్‌డి.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన నిధుల విడుదల కోసం గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబందించిన పనుల ప్రణాళికలను సిద్ధం చేసి వాటీని అన్‌లైన్‌లో నమోదు చేయాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డి వెంకటనాయుడు తెలియజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వారు పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 16 స్వచ్ఛ భారత్ చెత్త సంపద కేంద్రాలు ఉన్న వాటీని సక్రమంగా వినియోగించుకోలేదని ఈ కేంద్రాలను అన్నింటీని వినియోగంలోకి తీసుకవచ్చి గ్రామాల్లోని చెత్తను సేకరించి కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో ఎక్కడ తాగునీటీ సమస్య తలేతకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎప్పటీకి అప్పుడు చెత్తను శుభ్రం చేయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యంను కాపాడాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చితో పూర్తి కావడం జరుగుతుండంతోమండలంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పన్నుల వసూలను వేగవంతం చేసి వందశాతం వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు, హిదయతుల్లా, బాబాఫక్రుద్దీన్,మహమ్మద్ రఫి,రవిచంద్ర, శ్రీధర్‌రావు, ప్రవీణ్‌బాబు, గోవింద్ రాజులు, మల్లికార్జున, హైమావతి, ప్రభావతి, ప్రవీణ్‌కుమార్, పవన్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నూతన అధ్యక్షునిగా కొనకొండ్ల రాజేష్ ఏకగ్రీవ ఎన్నిక
### - మండల వ్యాప్తంగా బిజెపి శ్రేణుల నుంచి అభినందనల వెల్లువలు - క్రమశిక్షణ నాయకుడిగా గుర్తించి బిసి సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన బిజెపి రాష్ట్ర నాయకత్వం



కొనకొండ్ల రాజేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిజెపి నాయకులు

కూడేరు, జనవరి 22 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నూతన జిల్లా అధ్యక్షునిగా కూడేరు మండలం, కడదరకుంట గ్రామానికి చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన కొనకొండ్ల రాజేష్‌ను బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడంతో మండల వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా బిజెపి మండల అధ్యక్షులు ఇప్పేరు నాగరాజు మాట్లాడుతూ.. కొనకొండ్ల రాజేష్ సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంచెలంచెలుగా జిల్లా అధ్యక్షస్థాయి నాయకునిగా ఎదగడం అభినందనీయమని గత ఐదు సంవత్సరముల నుంచి భారతీయ జనతా పార్టీలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేసేందుకు తీవ్ర స్థాయిలో కష్టపడ్డాడని, ఉరవకొండ నియోజకవర్గం గత ఎ న్నికలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశాడని ఆయన సమర్థవంతమైన క్రమశిక్షణ కలిగిన యువనాయకుడని ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అడుగు జాడలలో నడిచి తనదైన శైలిలో బిజెపి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ అలాగే ప్రజా సమస్యలపైన నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలను పరిష్కారదిశగా అడుగులు వేస్తారన్నారు. అతన్ని జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించడం పార్టీకి శుభపరిణామం. అలాగే కూడేరు మండల ప్రజలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు మార్చిలోగా పూర్తి చేయండి
### - తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి

యాడికి, జనవరి 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నిర్మాణాల్లో వున్న గృహ నిర్మాణాలను లబ్దిదారులు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం యాడికిలోని ఎంపిడిఓ సమావేశభవనంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఓ వీర్రాజు, హౌసింగ్ ఏఇ లోకేష్‌కుమార్, వెలుగు ఏపిఎం చంద్రశేఖర్‌లు మండలంలోని కార్యదర్శులు, సబ్ ఇంజనీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ స్టేజ్ త్రీలో వున్న ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని వారు సూచించారు. దాదాపు మండల వ్యాప్తంగా ఇంటి నిర్మాణ పనులు 146 మంది లబ్దిదారులు ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వాటిని మార్చి చివరిలోగా పూర్తి చేసుకోవాలని అధికారులు తెలిపారు. కొత్తగా ఇంటి నిర్మాణం కోరకు దరఖాస్తులు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. బయోమెట్రిక్ తదితర వాటిపై అధికారులు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది గృహ లబ్దిదారులు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసేటట్లు చూడాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఓ వీర్రాజు, హౌసింగ్ ఏఇ లోకేష్‌కుమార్, వెలుగు ఏపిఎం చంద్రశేఖర్, సచివాలయం కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరుల పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర వర్ధంతికి గ్రామం నుంచి తరలిరండి.
### సిండికేట్ నగర్,రాచానపల్లి టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,జనవరి22ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు ఈ నెల 24వ తేది రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ,యువ నాయకులు పరిటాల శ్రీరామ్,పరిటాల సిద్దార్థలు రామగిరి మండలం వెంకటాపురంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ వర్ధంతి వేడుకలకు రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పరిటాల రవీంద్ర ఘూటు వద్ద ఘనంగా నివాళులర్పించాలని రూరల్ మండలం సిండికేట్ నగర్,రాచానపల్లి టిడిపి నాయకులు పిలుపునిచ్చారు.

## ట్రాక్టర్ బ్యాటరీ చోరీ



ట్రాక్టర్ బ్యాటరీని చోరీ చేసిన దృశ్యం

పుట్లూరు, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో రైతు నారాయ ణరెడ్డికి చెందిన ట్రాక్టర్ బ్యాటరీని గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి అపహరించారు. ఇంటి బయట వున్న ట్రాక్టర్ బ్యాటరీని ఎత్తుకెళ్లిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బ్యాటరీ విలువ దాదాపు 10 వేల రూపాయలు వుంటుందని ఆయన తెలిపారు.

## ప్రభుత్వాలు మారినా బీడీ కార్మికుల సమస్యలకు పరిష్కారం శూన్యం
### - సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారినా బీడీ కార్మికుల సమస్యలకు పరిష్కారం శూన్యమని సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, ఉమాగౌడ్‌లు ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. తాడిపత్రి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏపి బీడీ, సిగర్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీడీ కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మొరపెటుకున్నప్పటికి ఏ ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపలేదన్నారు. తాడిపత్రి పట్టణంలో వేలాది మంది బీడీ కార్మికులు గత 25 సంవత్సరాలుగా బీడీ రోలింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే కూలి రేట్లు పెంచి బీడీ కార్మికులకు న్యాయం చేయాలని అలాగే కూటమి ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేబర్‌కా ర్డులు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో బీడీ కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలి యచేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ, రవి కుమార్, సాలెం రాజు, రవి, నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I **LAKKIREDDY SIVA MALATHI** (old name) W/o Lakkireddy Mallikarjuna Reddy, H.No.2-1032-5-1, Jaya Nagar Street, Tadipatri-515411, Anantapur Dist., A.P. hereby state that I have changed my name **LAKKIREDDY SIVA MALATHI** (old name) to **UMMADI SIVAMALATHI** (New name).

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **261/General Funds/2024-25/EE/TO** |
| 2. | Scope of work | Providing of CC Patches from 11-20 Divisions in Anantapuramu Municipal Corporation |
| 3. | No. of Works | **01 No** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 3.60 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

04ATP22_04ATP22.qxd 22-01-2025 PM 11:30 Page 1



# పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోండి

**-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాడి రైతులకు సూచన - వెంకటాపురంలో పశువైద్య శిభిరం, ఉచితంగా టీకాలు, మందులు - పాడి పశువులు, గొర్రెల పెంపకంపై పూర్తి అవగాహనతో ఉండాలి - పశువైద్యులు గ్రామాల్లో పాడి రైతులకు అందుబాటులో ఉండాలన్న సునీత**




వైద్య శిభిరంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యాలు

రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త

పశుసంపద, పాడి పెంపకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.రామగిరి మండలం వెంకటాపుర ంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిభిరాన్ని ఆమె పరిశీలించారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మూగ జీవాలకు వైద్య పరీక్ష లతోపాటు శస్త్ర చికిత్సలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. గర్భ కోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. పశువులు, చిన్న దూడల, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ, మందు ఉచితంగా అందజేశారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా టీకాలు వేశారు. పాల ఉత్పత్తి పెంచడం, గొర్రెలు, మేకలు, కోళ్లు తదితర వాటికి మశూచి నివారణ మందులు కూడా అందిస్తున్నట్లు పశువైద్యులు తెలిపారు. పాడి రైతులతో మా ట్లాడి ఈ వైద్య శిభిరాలు ఎంత మేర ఉపయోగపడుతు న్నాయన్నది ఆరా తీశారు. గ్రామాలకే వచ్చి పశువులకు చికిత్సలు అందిం చడం వలన చాలా ఉపయోగాలున్నాయని పాడి రైతులు హర్షం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో ఈ శిభిరాలను ఏర్పాటు చేసిందని, వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. వైద్యులు కూడా పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో పాడి పరిశ్రమ చాలా మందికి ఉపాధినిస్తోందని, ఇలాంటి సమయంలో పశువుల ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమన్నారు. వైద్యులు తంచుగా ఇలాంటి శిభిరాలు ఏర్పాటు చేయడం తోపాటు గ్రామాల్లో పాడి రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

## డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకలలో నందమూరి బాలకృష్ణ ని కలిసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



.నందమూరి బాలకృష్ణ తో ఎమ్మెల్యే,మాజీ మంత్రి

అనంతపురం , జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం రామ్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు విజయోత్సవ వేడుకలకు హాజరైన సీని హీరో ఎమ్మెల్యే బాలకృష్ణ ను పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్రం ఎంతో అద్భుతంగా ఉందని కొని యాడారు.గతంలో భైరవద్వీపం, చెన్నకేశవ రెడ్డి, సమరసింహారెడ్డి, ముద్దుల మామయ్య వంటి కుటుంబ చిత్రాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. సినీ హీరో నందమూరి బాలకృష్ణ తండ్రి నంద మూరి తారక రామారావు కు తగ్గ తనయుడు అన్నారు. భవిష్యత్తులో బాలకృష్ణ ప్రజలకు మంచి చిత్రా లను అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ సినీ హీరోగా ఎన్నో సినిమాల్లో సమాజానికి తగ్గ ట్లుగా కథలను రూపొందించారని కొని యాడారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ లో సినీ రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఈ ప్రాంతంలో ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని కోరు తున్నామన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పశు వైద్య శిబిరాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సత్యసాయి జిల్లా వైద్యము జనవరి, 22 ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాదకను పెంచడానికి, వ్యాధులను నియంత్రిం చడానికి, పశు పోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణకు జరిగిందన్నారు. 32 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జెడి శుభదాస్ మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించ డం, అదేవిదంగా లేగ దూడ లకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువు లకు చికిత్స చేస్తాము, గర్భకోశ వ్యాధులకు, ఎదకు రాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తు న్నామన్నారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కర పత్రాలు ఏర్పాటు చేయ డమైె నదన్నారు.కాబట్టి జిల్లా లో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



డాకు మహారాజ్ విజయోత్సవ వే డుకల్లో బాలకృష్ణతో కాలవ శ్రీనివాసులు

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో నిర్వహిం చిన డాకు మహారాజ్ విజ యో త్సవ వేడుకలకు హాజరైన సినీ హీరో నందమూరి బాలకృ ష్ణను రాయదుర్గం శాసనస భ్యులు కాలవ శ్రీనివాసులు మ ర్యాద పూర్వకంగా కలిశారు. అనంత పురం నగరంలోని రామ్ నగర్ అయ్యప్ప స్వామి దేవాల యం సమీపంలో బుధవారం సాయ ంత్రం జరిగిన విజయోత్స వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బాలకృ ష్ణతో పాటు చిత్ర బృందానికి సదర స్వాగతం పలికారు. డాకు మహారాజ్ చిత్రంలో బాలకృష్ణ నటన అద్భుతమని ప్రశంసించారు. ఇలాంటి మరిన్ని మంచి చిత్రాలను సమాజానికి అదిస్తూ ప్రేక్షకుల హృద యాల్లో యొల్లకాలం నిలిచిపోవాలని కాలవ ఆకాంక్షించారు.

## చంద్రబాబు, లోకేష్‌తో బేటీ అయిన టిడిపి యువ నేత జెసి పవన్




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో, మంత్రి నారా లోకేష్‌తో జేసి పవన్

అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుగా పెట్టుబడిదారులు కలిసేందుకు దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత, మంత్రి లోకేష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు జేసి పవన్‌రెడ్డి బుధవారం సిఎం చంద్రబాబునాయుడుని, మంత్రి నారాలోకేష్‌ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో, మంత్రి లోకేష్‌తో జెసి పవన్ ఏమి చర్చించారన్నది తెలియాల్సి ఉంది.

## బదిలీపై వెళుతున్న డిఎస్‌పిని సన్మానించిన ఎస్‌పి



ధరవ్మరం డిఎస్‌పి శ్రీనివాసులును సన్మానిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:

ధర్మవరం డిఎస్పీగా పని చేస్తూ బదిలీ పై వెళ్త న్న శ్రీనివాసు లును బుధవారం జిల్లా ఎస్‌పి వి.రత్న ఘనంగా సత్కరించారు. ఇటీవలే డిఎస్పీల బదిలీలలో భాగంగా ధర్మవరం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాల యం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలు పరిరక్షించడంలో డిఎస్‌పి శ్రీనివాసులు తీసుకున్న చొరవు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. ఉద్యోగులు బదిలీలు సర్వ సాధారణమేనని బదిలీపై వెళు తున్న డిఎస్పి చక్కగా పనిచేసి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ధర్మవరం నూతన డిఎస్పి హేమంత్ కుమార్, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్‌ఐలు వలి, మహేష్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సోషల్ వెల్ఫేర్ డీడీ బదిలీ...!

**( మొదటి పేజీ తరువాయి )** ఒకరి ద్వారా అందిన సమాచారం. అదే రోజు కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సమావేశానికి వస్తుంటే వారికి వాటర్ బాటిల్స్ ఇద్దామా అని డీడీని సిబ్బంది అడిగితే...ఏమి అవసరం లేదులే అని అని సాటి జిల్లా అధికారులను అవమాన పరచడం జరిగింది. అలాగే విలేఖర్లకు కూడా బుక్కులు, పెన్నులు ఇద్దామా అంటే..ఏమి అవసరం లేదులే, వాళ్ల బుక్కులు, పెన్నులు కూడా తెచ్చుకోలేరా? అని డీడీ విలేఖర్లను అవమాన పరిచే విధంగా ప్రవర్తించడం జరిగింది. ఆ రోజు ఏర్పాట్లను సరిగ్గా చేయకపోవడంతో డీడీపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారని తెలిసింది.కార్యాలయం సిబ్బంది సమావేశానికి అటెండర్లు కుర్చీలు వెస్తుంటే...వాళ్లకు కుర్చీలు అవసరం లేదు, నిలబడుకొని వింటారులే అని ఆగ్రహం వ్యక్తం చేసి వేసిన కుర్చీలు తీసివేయించడం గమనార్హం. అంతే కాకుండా తాడిపత్రి డివిజన్‌లోని నార్పల ఎస్సీ బాయ్స్ హాస్టల్స్ వార్డెన్ విజయ్‌కుమార్ శ్రీ సత్యసాయి జిల్లాకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. దీంతో ఆ హాస్టల్ వార్డెన్‌గా ఇన్‌ఛార్జ్ బాధ్యతలను ఆ డివిజన్‌లో పక్కన ఉన్న హాస్టల్ వార్డెన్‌కు అప్పగించాలని ప్రభుత్వ నిబంధన వుంది. కానీ ఆ జిల్లా అధికారి ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి ఆ హాస్టల్ పక్కనే ఎస్సీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్‌ను కనీసం అడగకుండా...25 కిలో మీటర్ల దూరంలో ఉన్న అనంతపురం ఎస్సీ బాయ్స్ కళాశాల హాస్టల్ వార్డెన్ భాస్కర్‌రెడ్డికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. అంతే కాకుండా ఆ జిల్లా అధికారికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ గత నెల 30న ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆయన ఏ ఒక్క రోజు కూడా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లకపోవడం, కనీసం జాయినింగ్‌కు కూడా వెళ్లకుండా తన సొంత కార్యాలయానికే ఫైల్‌ను తెచ్చించుకొని జాయిన్ కావడం జరిగింది. ఇక ఫైల్స్‌ను కూడా ప్రతి రోజు తన వద్దకే తెప్పించుకోవడం గమనార్హం. అలాగే గత వారంలో సీపీవో ఆఫీసు హాల్‌లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, వార్డెన్లు, సిబ్బందితో ఆ జజిల్లా అధికారి సమావేశం నిర్వహించి ముగిసిన తర్వాత క్రిందకు వస్తుంటే అప్పుడు ఒక్క సారైనా మా కార్యాలయానికి రండి సార్ అని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఉద్యోగులు అడగడంతో అప్పుడు మాత్రమే ఆయన అలా వెళ్లి ఇలా రావడం జరిగింది. ఈయన ఇది వరకు పనిచేసిన జిల్లాల్లో కూడా అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని పలువురు వార్డెన్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా అధికారి బదిలీ కావడంతో పలువురు అధికారులు, వార్డెన్లు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన జిల్లా అధికారి పైన, అందుకు సహకరించిన ఆ కీలక ఏఎస్‌డబ్ల్యూవోపైన విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలు దళిత, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు ఆ డీడీకి వార్త విలేఖరి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

# నకిలీ బంగారం కేసులో పదిమంది ముద్దాయిల అరెస్టు

**త్వరలో మరి కొంతమందిని అరెస్టు చేస్తాం.... పెనుగొండ డిఎస్పి**



నకిలీ బంగారం నమ్మి మోసపోయిన వ్యక్తులతో పెనుగొండ సీఐ, సోమందేపల్లి ఎస్ఐ లు

సోమందేపల్లి జనవరి 22 ప్రభాతవార్త

నకిలీ బంగారం కొనుగోలు వ్యవహారంలో పది మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో నకిలీ బంగారం చూపి డబ్బు తీసుకొని మోసం చేసిన ముఠా అరెస్టు విషయాన్ని డిఎస్పి వెంకటేశ్వర్లు, పెనుగొండ సీఐ రాఘవన్, సోమందేపల్లి ఎస్సై రమేష్ బాబులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి 22 న ఉదయము 11 గంటలకి నడిమిపల్లి క్రాస్ సోమందేపల్లి మండలము పరిధిలో నకిలీ బంగారు ముఠాను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ముద్దాయిలు 1. రానా క్రిష్ణబాబు వయస్సు 29 సం.లు; తండ్రిపే రు రానా రాజబాబు, శికారిపాలెం గ్రామము, వీరపల్లి మండలం అన్నమయ్య జిల్లా. 2. తిళి శాం తరాజ్ చందన్,చందు, వయస్సు 28 సం.లు, తండ్రి పేరు రమేష్, కశాపుర గ్రామము, కోరటగేరే తాలుకా , తుమకుర్ జిల్లా, కర్నాటక రాష్ట్రము. 3. నయాజ్ ఆహామద్ద్, వయస్సు 44 సం.లు; తండ్రిపే రు ఇసార్ ఆహామద్ద్, అర్శపుర గ్రామము,కోరతిగేరి తాలుకా ,తుమకుర్ జిల్లా. 4. లీ ఈరన్న, వయస్సు 25 సం.లు; తండ్రిపేరు లేట్ మారెప్ప, అక్కిపక్కి కాలినీ, గౌరిబిదనూరు తాలూకా,చిక్ బల్లాపూర్ జిల్లా.5. శీ.బా బు, వయస్సు 27 సం.లు; తండ్రిపేరు దీరోపతి సింగ్, అక్కిపక్కి గౌరిబి దనూరు తాలూకా, చిక్ బల్లాపూర్ జిల్లా. 6. చికారి అర్జున్, వయస్సు 35 సం.లు; తండ్రిపేరు భూపతి , అక్కిపక్కి కాలినీ, గౌరిబిదనూరు తాలూ కా,చిక్ బల్లాపూర్ జిల్లా. 7. గోవిందుల ఆనంద్ బాబు, వయస్సు 24 సం. లు; తండ్రి పేరు గోవిందుల రాజేంద్ర బాబు, శికారిపాలెం గ్రామము, వీరపల్లి మండలము, అన్నమయ్య జిల్లా. 8. పోమార్ బంగారి, వయస్సు 32 సం.లు; తండ్రిపేరు లేట్ తవన్ సింగ్, శికారిపాలెం గ్రామము, వీరపల్లి మండలము, అన్నమయ్య జిల్లా. 9. ఈడిగ హరిప్రసాద వయస్సు 25 సం.లు; తండ్రిపేరు నరసింహమూర్తి , నక్కలగుట్ట వీధి, సోమ ందేపల్లి మండలము. 10. పిచ్చికు ంట్ల మారెప్ప మారి ,వయ స్సు 24 సం.లు; తండ్రిపేరు ము త్యాలప్ప, సాయి నగర్, సోమం దేపల్లి మండలము. వీరు : పై తెలిపిన కొందరు యువ కులు పరి చయమై డబ్బు కొరకు పది మంది ఒక గ్రూపుగా ఏర్పడి అమాయక ప్రజ లకు తక్కువ ధరకే బంగారం ఆశ చూపి లాభ పడదాము అని మాయ మాటలు చెప్పి కొంతమంది వ్యక్తులను మోసం చేయడం జరిగిం దన్నారు. నకిలీ బంగారు దండలు తెప్పించి నిజమైన బంగారు గుండ్లను కొన్నింటిని చేయించి వాటిని ఎరగా చూపి రాండమ్‌గా ఫోన్లు చేస్తూ ఉండగా విడపనకళ్ కు చెందిన ఈశ్వరన్న మరియు అతని స్నేహితుడు పరి చయ మవగా నిజమైన బంగారు గుండ్లను ఆశగా చూపి అటువంటివే బంగా రు దండలు ఇస్తామని నచ్చజెప్పి వారిని సోమందేపల్లి మండలం, బ్రహ్మాన పల్లి దగ్గరలో పిలిపించి వారిని మాటల్లో మభ్యపెట్టి వారి వద్ద నుండి ల్చి. 09,00,000/ తీసుకొని పారిపోయినారు. ఈ విషయమై పై తెలిపిన కేసు నమోదు చేయడం జరిగింద న్నారు. క్రైమ్ నెంబర్ 08/20 25 318(4) 3(5) హాఫ్ సోమందేపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ముఠా సభ్యులు అందులో ఖర్చులకని ఒక్కొక్కరు 10,000/ పంచుకోవడం జరిగింది అన్నారు.

ఈ నేపథ్యంలోనే కుప్పం మండలం, పైపాల్యం గ్రామానికి చెందిన ముని వెంకటేష్ అను వ్యక్తికి ఫోన్లు చేసి అతని కి పై విధంగానే బంగారు దండల ఆశ చూపి అతనిని సరిగా అదే ప్రదేశానికి 09.01.2025 వ తేదీన పిలిపించి పై తెలిపిన పది మంది ముద్దాయిలు మొదటి నేరం చేసిన ప్రదేశానికి పిలుచుకు వచ్చి అక్కడే సదరు ముని వెంకటేష్ ను మరియు అతని వెంట వచ్చిన వారిని మభ్యపెట్టి అతని వద్ద నుండి 14,00,000/ రూపాయలు డబ్బులు తీసుకొని నకిలీ బంగారం ఏరా చూపి వెళ్ళిపోయినారు. ఈ విషయమై క్రైమ్ నెంబర్ 07/2025 గోచ్ట 318(4) 3(5) కింద సోమందేపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కావడం జరిగిందన్నారు. పది మంది వ్యక్తులు అందులో ఖర్చులకని ఒక్కొక్కరు 10,000/ పంచుకున్నారు. అయితే రెండు కేసులలో మోసం చేసి సంపాదించిన డబ్బును అందరు కలిసి పంచుకొనే క్రమములో మొదట కేసులో మోసం చేసి తీసుకున్న డబ్బులు.08,00,000/ మరియు రెండవ కేసులో.13,00,000/ లను వారు పంచుకుంటూ ఉండగా అప్పటికే విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా సమాచారంతో వారిని పట్టుకొని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు కేసులకు సంబంధించి డబ్బులను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. స్వాదీనము చేసుకొన్న సొత్తు వివరాలు పోలీసులు ప్రకటించారు. అందులో 21 లక్షల నగదు, ఐదు మోటర్ సైకిల్, ఐదు లావా కీప్యాడ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను బుధవారం పెనుగొండ కోర్టులోహాజరు పరుస్తున్నట్లుతెలిపారు.

# నేటి నుండి ఉరవకొండలో కందుల కొనుగోళ్లు..!

**- వ్యవసాయ మార్కెట్ యార్డులో కేంద్రాన్ని ప్రారంభించనున్న మార్క్‌ఫెడ్ - ఉరవకొండ పీఏసీఎస్ ద్వారా రైతుల నుండి కందుల కొనగోళ్లకు నిర్ణయం - జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల కూడా కొనగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు - నేడు కందుల కొనగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న జాయింట్ కలెక్టర్ - కందుల విక్రయానికి పేర్లు నమోదు చేసుకున్న 2వేల మంది రైతులు - కొనగోలు చేసిన కందులకు పక్షం రోజుల్లో డబ్బులు చెల్లించేందుకు చర్యలు**



ఉరవకొండ మార్కెట్ యార్డులో కందుల రాసుల దృశ్యం

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త

దాదాపు రెండు నెలల రైతుల ఎదురుచూపులు ఫలించాయి. జిల్లాలోనే మొట్టమొదటి కందుల కొనగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ నేడు ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభిస్తోంది. స్థానిక ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘానికి రైతుల నుండి కందుల కొనగోలు బాధ్యతలను అప్పగించింది. గురువారం ఉదయం కందుల కొనగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ లాంఛనంగా ప్రారంభిస్తారని మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే క్వింటాల్ కందుల మద్దతు ధరను 7,550 రూపాయలుగా నిర్ణయించిన విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళితే...జిల్లాలో ప్రధానంగా ఖరీఫ్ పంట కాలంలో వేరుశెనగ పంటను సాగు చేస్తూ వస్తున్న రైతులు ప్రకృతి వైపరీత్యాలు, వివిధ కారణాలతో నష్టాలను చవిచూస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఈ ఏడాది జిల్లాలో రికార్డు స్థాయిలో 1.09 లక్షల హెక్టార్లలో కంది పంటను సాగు చేయగా ఎకరాకు 5 నుంచి 7 క్వింటాళ్ల వరకు రైతులకు దిగుబడిరాగా రైతులవద్ద 85వేల మెట్రిక్ టన్నుల కందులు ఉన్నాయని వ్యవసాయశాఖ అంచనాలు వస్తోంది. ఒక్క ఉరవకొండ వ్యవసాయశాఖ సబ్ డివిజన్‌లోని ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, విడపనకల్లు మండలాల్లోనే అత్యధికంగా 37,242 హెక్టార్లలో కంది పంటను సాగు చేశారు. పంట చేతికంది నెలరోజులకు పైగానే గడిచిపోతుండగా ఎక్కువ మంది రైతులు ఇళ్లవద్ద, కలాల్లోన, పట్టణానికి చెందిన రైతుల్లో కొందరు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కందుల రాసుల పోసుకొని ప్రభుత్వం కొనగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తుందోనని వేచి చూస్తూ వస్తున్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక అనుమతులు రాగానే కొనగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని పంటను అమ్మదలచినవారు పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మార్క్‌ఫెడ్ సూచనలతో ఇప్పటి వరకు 2,000 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నట్లు సమాచారం. అయితే అనేక మంది రైతులు ఇది వరకే కర్నాటక రాష్ట్రం రాయ చూర్‌కు ఎన్నో వ్యయ ప్రయ ాసలకోర్చి వెళ్లి పంటను క్వింటాల్ 6,700 రూపా య లు మోదలు 8,9 00 రూ పాయలకు విక్రయిం చారు. అయితే దాదాపు పక్షం రోజు లుగా అక్కడ కూడా ఒక్కసా రిగా కందుల ధర పతనమై మంచి క్వాలిటీ కల్గిన కందులు గరిష్టంగా క్వింటాల్ 7,300 మించి ధర పలుకకపోవడంతో మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసే కొనగోలు కేంద్రాల్లో పంట విక్రయించుకోవడానికి ఎదురు చూస్తున్నారు. నేటి పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్‌తో పోల్చితే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 7,550 రూపాయలు ఎంతో మేలని రైతులు భావిస్తున్నారు. తమవద్ద కొనగోలు చేసే కందులకు అధికారులు ఆలస్యం చేయకుండా చెల్లింపులు చేయాలని కొనగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చేసినట్లు నెల, రెండు నెలలు చేయకుండా ఉండాలని రైతులు కోరుతున్నారు.

**జిల్లా వ్యాప్తంగా కూడా మరిన్ని కొనగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం :**

జిల్లాలోనే మొట్టమొదటిగా ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నుంచి కందుల కొనగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని మరిన్ని చోట్ల కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పి.ఎం.పెన్నేశ్వరి 'ప్రభాతవార్త'కు ఫోన్‌లో తెలిపారు. రైతుల నుండి కొనగోలు చేసిన కందులకు సంబంధించి రైతులకు దాదాపు 15 రోజులలోపు వారి బ్యాంకు ఖాతాల్లో నాఫెడ్ ద్వారా డబ్బును జమ చేయడం జరుగుతుందని ఆమె వివరించారు.

# ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి సవిత



ఇస్తిమా ఏర్పాటలను పరిశీలిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ జనవరి 22 ప్రభాతవార్త

పట్టణంలోఫిబ్రవరి నెలలో 5,6 తేదీ లలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పరిశీలించారు బుధవారం ఆమె పట్టణ మైనారిటీ నాయకులుతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల పాటు పెనుకొండ లో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్దలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు వేలాది మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని .ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకా ంక్షించారు. కార్య క్రమంలో తెలుగుదే శంనాయకులు కార్యకర్తలు అధికారులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# తప్పుకు తుప్పు..ఎవరిదీ తప్పు..!



వాహనాలకు అల్లుకుంటున్న పిచ్చి మొక్కలు



చెత్తలో మగ్గిపోతున్న వాహనాలు

యాడికి(తాడిపత్రి), జనవరి 22, ప్రభాతవార్తః

పోలీసు శాఖ నిర్వహించిన దాడుల్లో సరైన పత్రాలు లేనివి, రోడ్డు ప్రమాదాలకు కారణమైనవి, వివిధ రకాల కేసుల్లో దొరికిన వాహనాలను యాడికి పోలీసు స్టేషన్ ఎదుట ఉంచారు. ఇవి ఎండకు ఎండుతూ, వానకు తడు స్తూ? తుప్పు పట్టాయి. చాలా రోజులుగా అలాగే వదిలే యడంతో వాటి మధ్యలో నుంచి పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇక్కడ సుమారు 15 వాహనాలు తుప్పు పట్టి తప్పును ప్రశ్నిస్తున్నట్లుంది. ఇటీవల యాడికిలో జాయింట్ కలెక్టర్ స్వచ్ఛతేహీ సేవా పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. త్వరలో ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి యాడికి పోలీసు స్టేషన్‌ను సందర్శించనున్నట్లు వార్తలొస్తున్న నేపథ్యంలో వీటి తప్పుకు పట్టిన తుప్పు వదిలేనా..లేదా..వేచి చూడాలి.